క్లుప్తంగా

ఓటు హక్కుపై అవగాహన



వీవీప్యాట్, ఈవీఎంపై అవగాహన కల్పిస్తున్న జిందం కళ

సిరిసిల్లటౌన్: ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న మూడో వార్డులో మంగళవారం ఈవీఎం, వీవీప్యాట్ సంచార ప్రదర్శన వాహనం ద్వారా ప్రచారంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ 2014లో భారత ఎన్నికల కమిషన్ ఈవీఎం ద్వారా ఓటు వేసింది తెలుసుకోవడానికి వీవీప్యాట్ విధానాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. ఈ పద్ధతిలో ఎన్నికలపై ప్రజల్లో విశ్వసనీయత పెరిగిందన్నారు. పౌరులు అందరూ రా బోయే ఎన్నికల్లో విధిగా ఓటుహక్కును విని యోగించుకోవాలని కోరారు. వార్డు ప్రము ఖులు, మహిళలు, యువత పాల్గొన్నారు.

'మూడోసారి కూడా సీఎం కేసీఆర్'



కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే రసమయి

ఇల్లంతకుంట: తెలంగాణకు మూడోసారి కూడా కేసీఆర్ సీఎం కాబోతున్నారని, కాంగ్రెస్, బీజేపీల అడ్రస్‌లు గల్లంతు కాబోతున్నాయని మానకొండూర్ ఎమ్మెల్యే, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని తాళ్లపల్లి, పత్తికుంటపల్లి గ్రామాలకు చెందిన వందమంది బీఆర్ఎస్‌లో చేరగా గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. 40 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో చేయలేని అభివృద్ధిని సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో చేసి చూపించారని, అసాధ్యం అనుకున్న కాళేశ్వరం ప్రాజెక్టును మూడున్నరేళ్ల కాలంలో నిర్మించి సుసాధ్యం చేశారన్నారు. తెలంగాణలో ఎన్నికలు ఎప్పుడొచ్చిన బీఆర్ఎస్ అధికారంలో వస్తుందని, కాంగ్రెస్, బీజేపీలు ఎన్ని పగటి వేషాలు వేసి ప్రజలు నమ్మబోరన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, ఏఎంసీ చైర్మన్ మామిడి సంజీవ్, సెస్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, ఎంపీటీసీలు ఒగ్గు నర్సయ్యయాదవ్, సావనపెల్లి వనజ అనీల్, ఇల్లంతకుంట ఉపసర్పంచ్ సాదుల్ పాల్గొన్నారు.

వర్షం కారణంగా గ్రామసభ వాయిదా

వేములవాడఅర్బన్: బోయినపల్లి మండలం దేశాయిపల్లి అదనపు టీఎంసీ వరదకాలువ నిర్మాణంలో భాగంగా ముంపునకు గురవుతున్న ఇళ్ల లబ్ధిదారుల గెజిట్‌కు సంబంధించిన గ్రామసభ మంగళవారం వాయిదా పడింది. గతంలో రెండుసార్లు నిర్వాసితుల గెజిట్ పబ్లికేషన్ కోసం ఆర్డీవోల సమక్షంలో రెండుసార్లు నిర్వహించిన గ్రామసభలు గ్రామస్తుల ఆందోళనలు, నిరసనల మధ్య అర్ధాంతరంగా ముగిశాయి. కాగా మంగళవారం నిర్వహించాల్సిన గ్రామసభ వర్షం కారణంగా వాయిదా వేసినట్లు తహసీల్దార్ పుష్పలత తెలిపారు.

వలస కూలీల పిల్లలకు సర్కారు విద్య

- రెండు గ్రామాల్లో పాఠశాలలు ప్రారంభం
- నిర్వహణ బాధ్యత యజమానులదే
- ఇటుక బట్టీ కార్మికుల కుటుంబాలకు చేయూత
- వచ్చే నెలలో మరో 25 మంది చిన్నారుల రాక

ఎల్లారెడ్డిపేట: బతుకుదెరువు కోసం రాష్ట్రం కాని రాష్ట్రం వచ్చి, ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న వలస కార్మికుల పిల్లలు ఇక్కడ అక్షరాలు దిద్దుతున్నారు. కార్మికుల పిల్లలు విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో కార్మికుల కుటుంబాలపై ప్రభుత్వం దృష్టి సారించి వారిని చదివించి ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు నడుం బిగించింది. జిల్లా విద్యాశాఖ ఇందుకోసం ప్రణాళికలు సిద్ధం చేసి మార్చిలో ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్, రాచర్ల గొల్లపల్లిలో పాఠశాలలను ప్రారంభించింది. వారికి విద్యాబుద్ధులు నేర్పేందుకు విద్యా వలంటీర్లను నియమించింది. ఇందుకోసం వర్క్‌సైట్ స్కూల్స్ అనే కార్యక్రమాన్ని తీసుకుని ఇటుక బట్టీల్లో పనిచేసే చదువుకున్న యువకులను గుర్తించి వారితో చిన్నారులకు మాతృభాష ఒరియాలోనే నేర్పించే విధంగా ఏర్పాట్లు చేసింది. తమ పిల్లలు చదువు నేర్చుకోని ఎదిగేలా ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడంపై కార్మిక కుటుంబాల్లో హర్షం వ్యక్తం అవుతోంది. ప్రస్తుతం 25 మంది విద్యాభ్యాసం చేస్తుండగా, వచ్చే నెలలో మరో 25 మంది చిన్నారులు చేరుతున్నారు. వారి చదువు కోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.



పాఠశాలలో చదువుకుంటున్న కార్మికుల పిల్లలు

యజమానులదే బాధ్యత..

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి శివారులో ఇటుక బట్టీల్లో 18 కుటుంబాలు నివసిస్తుండగా, రాచర్ల బొప్పాపూర్‌లో పది కుటుంబాలు కూలీలుగా పనిచేస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఈ రెండుచోట్ల కలిపి 25 మంది చిన్నారులు ఉండగా వారిని విద్యాశాఖ అధికారులు బడి బయటి పిల్లలుగా గుర్తించి వారికి విద్యాబుద్ధులు చెప్పాలనే సంకల్పంతో అందుబాటులోనే పాఠశాలలను ప్రారంభించింది. ఈ విద్యా సంవత్సరంలో మొత్తం 50 మంది విద్యార్థుల కోసం అధికారులు చదువు చెప్పించేందుకు చర్యలు చేపట్టారు. వీరికి బ్యాచ్‌లర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్(బీబీఏ) పూర్తి చేసిన శివ అనే యువకుడితో పాటు ఒరిస్సాకు చెందిన సూర్యరెడ్డిని ఉపాధ్యాయులుగా నియమించారు. వీరి నిర్వహణ ఖర్చుల బాధ్యతలు ఇటుక బట్టీల యజమానులు జకీర్, బత్తిని అశోక్ తీసుకున్నారు. నెల నెల వారికి అయ్యే ఖర్చులను యజమానులే భరిస్తూ పిల్లలకు చదువును అందిస్తున్నారు. కొంతమందిని అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తున్నారు.



పిల్లలను పాఠశాలల్లో చేర్పిస్తున్న అధికారులు

ఉచితంగా పాఠ్యపుస్తకాలు..

కార్మికుల పిల్లలకు విద్యాబోధన చేయడానికి మాతృభాష ఒరియాతో పాటు ఇంగ్లిష్ మీడియంలో బోధించాలని అధికారులు వారికి సూచించారు. వీరి కోసం వర్క్‌సైట్ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు ఇంగ్లిష్ పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, సమీప పాఠశాలల నుంచి అందిస్తున్నట్లు ఎంఈవో రఘుపతి తెలిపారు. విద్యార్థుల తరగతుల నిర్వహణపై రెండుసార్లు జిల్లా విద్యాశాఖ, మండల విద్యాధికారులు పలుసార్లు పాఠశాలలను సందర్శించి తగు సూచనలు చేస్తున్నారు. మొత్తంగా ఇతర రాష్ట్రాల పిల్లలకు ఇక్కడ విద్యాబోధన అందడం అదృష్టంగా భావిస్తున్నారు.

సంతోషంగా ఉంది



మా రాష్ట్రంలో పనులు దొరకక ఉన్నత చదువు చదివి గొల్లపల్లికి వలస వచ్చాం. నేను ఇక్కడి రావడానికి బట్టి యజమాని అడ్వాన్స్‌గా డబ్బులు ఇచ్చారు. నేను బీబీఏ చదువు పూర్తిచేసి ఇటుక బట్టీల్లో కార్మికులతో పనిచేసిన. నా చదువును గుర్తించిన జిల్లా విద్యాధికారి ఇక్కడికి వచ్చి ఇటుక బట్టీల్లో ఉంటున్న పిల్లలకు చదువు చెప్పాలని చెప్పారు. పిల్లలకు చదువు చెప్పడం సంతోషంగా ఉంది.

– శివ, ఉపాధ్యాయుడు

బాధ్యత మాదే..



మా పిల్లలను చదివిస్తున్న విధంగానే కార్మికుల పిల్లలు చదువుకోవాలని భావించాం. అందుకోసమే వారి కోసం పాఠశాలలు ఏర్పాటు చేసి ఆ ఖర్చుల బాధ్యత మేమే తీసుకున్నాం. మా దగ్గర పని చేసే కూలీల పిల్లల కోసం టీచర్‌ను నియమించి అయనకు వేతనం ఇస్తున్నాం. పిల్లలకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయాలని కోరగానే అధికారులు స్పందించారు.

– జకీర్, ఇటుక బట్టి యజమాని, గొల్లపల్లి

కార్మిక పిల్లలు చదువుకోవాలి



కార్మిక పిల్లలు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో పాఠశాలలను ప్రారంభించాం. బడి బయటి పిల్లలను గుర్తించగా ఒరిస్సా నుంచి వచ్చి కార్మిక పిల్లలు తారసపడ్డారు. వారికి విద్యను అందించాలనే లక్ష్యంతో బట్టి యజమానులతో మాట్లాడి పిల్లలకు చదువును అందిస్తున్నాం దాని కోసం విద్యా వలంటరీలను ఏర్పాటు చేశాం. వారంలో రెండుసార్లు తరగతుల నిర్వహణను పరిశీలిస్తున్నాం. ఆ విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య పెరుగనుంది. అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేశాం.

– దూస రఘుపతి, ఎంఈవో, ఎల్లారెడ్డిపేట

నేడు ఇస్కాన్ ఆధ్వర్యంలో జన్మాష్టమి వేడుకలు



మాట్లాడుతున్న ఇస్కాన్ బాధ్యులు

సిరిసిల్లఅర్బన్: సిరిసిల్ల ఇస్కాన్ ఆధ్వర్యంలో స్థానిక పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను బుధవారం నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ బాధ్యులు తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఉదయం 6.30 గంటల నుంచి అభిషేకంతో ప్రారంభమై, దర్శన హారతీ, హరినామ జపయజ్ఞం, తదితర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుదని తెలిపారు. పట్టణంలోని భక్తులందరూ ఈ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ప్రాణనాథ అచ్యుతదాస్, భావమయ నిత్యానంద దాస్, ఇస్కాన్ బృందం సభ్యులు పాల్గొన్నారు

కాంగ్రెస్ వస్తే.. కరెంటు కోతలే

ఇల్లంతకుంట: తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాక ముందు కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలుండేవని, కేసీఆర్ సీఎం అయ్యాక వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇవ్వడం జరుగుతుందని జెడ్పీ వైస్‌చైర్మన్ సిద్దం వేణు అన్నారు. మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ బూత్ ఇన్‌చార్జిలతో సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు సక్రమంగా లేక రైతులు సాగు చేసిన పంటలన్నీ కళ్ల ముందే ఎండుతుంటే రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఇప్పుడు తెలంగాణలో ఆ పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, ఎంపీటీసీ పరిధి ఇన్‌చార్జిలు చెరుకుపల్లి రాజిరెడ్డి, కేశవేని రాజేశం, సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీ పుష్పలత, ఉపసర్పంచ్ తిరుపతి పాల్గొన్నారు.

ఐక్యతతోనే రాజ్యాధికారం

సిరిసిల్లఅర్బన్: రాజ్యాధికారంతోనే బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు విముక్తి లభిస్తుందని ధర్మ సమాజ్ పార్టీ ప్రచార కమిటీ సభ్యుడు హరీశ్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు రాష్ట్ర అధ్యక్ష పదవులకు బీసీలకు కేటాయించాలన్నారు. సీఎం అభ్యర్థిగా దళితుడిని నియమించాలని, రాష్ట్ర బడ్జెట్‌లో 93 శాతం బడ్జెట్‌ని బీసీ, ఎస్సీ, ఎస్టీలకు కేటాయిస్తేనే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ ప్రచార కమిటీ సభ్యులు పరమేశ్వరి, అరుణ్, ఎడవెల్లి బాబు, సురేశ్, బాలరాజు పాల్గొన్నారు.

మట్టి వినాయకులనే పూజిద్దాం

ముస్తాబాద్: మట్టి వినాయకులను పూజించి.. పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్‌రావు అన్నారు. మండలం మోహినికుంటలో గణేశ మండపాల నిర్వాహకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ప్లాస్టర్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలతో అనర్థాలను వివరించారు. మట్టి వినాయకులనే ప్రతిష్ఠిస్తామని యువజన సంఘాల ప్రతినిధులు తీర్మానించారు. సర్పంచ్ వనజ, యువకులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



నిల్వ నీటిలో బ్లీచింగ్ చల్లుతున్న సిబ్బంది

ఎల్లారెడ్డిపేట: పరిసరాల పరిశుభ్రతపై వైద్యసిబ్బంది, పంచాయతీ సిబ్బంది దృష్టి సారించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి స్రవంతి అన్నారు. మండలంలోని రాచర్లగొల్లపల్లి, గుండారం, పోచమ్మతండాలలో మంగళవారం డ్రైడే పాటించారు. సర్పంచులు సరోజన, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రబల కుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో నరేశ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నీరు నిలువ ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించాలని సూచించారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

జిల్లాలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ప్రథమ ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. విద్యార్థులు గురువులను శాలువలతో సన్మానించారు.

సిరిసిల్ల: సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శివనగర్ కుసుమ రామయ్య జెడ్పీ హైస్కూల్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఉపాధ్యాయులు అంబటి రమేశ్, ఆకుల శ్రీహరి, ఎల్.సదానందం, ఎం.కిషన్, జే.శ్రీనివాస్‌రావు, శశికళను శాలువా, మెమెంటోలతో సత్కరించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు నగునూరి శ్రీకాంత్, ప్రతినిధులు బచ్చు భానుచందర్, డాక్టర్ శ్యామ్‌సుందర్, గుగ్గిళ్ల జగన్‌గౌడ్, చేపూరి శ్రీనివాస్, పాఠశాల హెచ్ఎం పరబ్రహ్మమూర్తి పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

గంభీరావుపేట: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన మండలంలోని ముస్తఫానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంధ్యాడపు శ్రీనివాస్‌ను పాఠశాలలో తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు మంగళవారం పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులను సన్మానించారు.

సిరిసిల్లఅర్బన్: సిరిసిల్ల మున్సిపల్ పరిధి పెద్దూరు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను విద్యాకమిటీ చైర్మన్ తమ్మటీ జీవన్ శాలువాలతో సత్కరించారు. హెచ్ఎం దాసరి రవిందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సిరిసిల్ల: సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

తంగళ్లపల్లి: మండలంలోని ఓబులాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన కూతురు కర్ణాకర్‌రెడ్డి, గాజంగి కీర్తిని శాలువాతో సన్మానించారు. హెచ్ఎం బండి ఉపేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ప్రిన్సిపాల్ వడ్లూరి శ్రీనివాస్. జేఎన్టీయూ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రమాదేవి, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: స్థానిక జెడ్పీటీసీ కార్యాలయంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన దొడ్ల సంజీవ్, గొట్టిముక్కల శేఖర్, బైరగోని అనిల్‌గౌడ్, చెట్కూరి రజితను జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు సన్మానించారు. మండలంలోని గుండారం పాఠశాలలోని ఉపాధ్యాయులను బీజేపీ ఎస్టీ మోర్చా మండలాధ్యక్షుడు బొడావత్ రవీందర్‌నాయక్ సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ గుండారం గ్రామాధ్యక్షుడు పోలివేలు మల్లయ్య, బోయిన వెంకటేశ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



గంభీరావుపేట: సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

చందుర్తి: ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులను ఎస్ఎంసీ కమిటీ చైర్మన్, సభ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ, కడారి నరేశ్, కట్కూరి ముఖేశ్, రవి, చంద్రకళ, స్వప్న, మమత, విద్యా కమిటీ చైర్మన్ మెంగని శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.

రుద్రంగి: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అంబటి శంకర్, రఘుపతి రావు, బండి యాదగిరి, మర్రిపెల్లి అంతయ్యని శాలువాతో సన్మానించారు. లయన్స్ క్లబ్ సభ్యులు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, మంచె రమేశ్, శ్రీధర్ రావు, దేవేందర్ పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండల కేంద్రంతో పాటు బందనకల్, ఆవునూర్, నామాపూర్, పోతుగల్, కొండాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలతోపాటు, ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.



సిరిసిల్లఅర్బన్: ఉపాధ్యాయులకు సత్కారం



వేములవాడఅర్బన్: సన్మానించిన విద్యార్థులు



చందుర్తిలో..



ఎల్లారెడ్డిపేట: గుండారంలో..

అంగన్‌వాడీల సమ్మె నోటీస్



ముస్తాబాద్‌లో..



గంభీరావుపేటలో..



ఎల్లారెడ్డిపేటలో..

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ముస్తాబాద్, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, చందుర్తి తహసీల్దార్ కార్యాలయాల ఎదుట అంగన్‌వాడీ టీచర్లు మంగళవారం ఆందోళన చేపట్టారు. తమ డిమాండ్లు పరిష్కరించని పక్షంలో ఈనెల 11 నుంచి సమ్మెకు వెళ్తామని తహసీల్దార్లు గణేశ్, భూపతి, బోయిని రామచందర్, శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ బిక్షపతికి నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్(ఏఐటీయూసీ అనుబంధం) జిల్లా అధ్యక్షురాలు కల్లూరి చందన మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించకుంటే ఈ నెల 11 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు వెళ్తామని తెలిపారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆరోగ్య కార్డులు అందించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు. పొరుగు రాష్ట్రాల మాదిరిగా మన రాష్ట్రంలోని అంగన్‌వాడీ ఉద్యోగులకు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో సీఎం కేసీఆర్ స్వయంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. కార్యక్రమాల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎదురుగట్ల మమత, ఏఐటీసీ వేములవాడ అధ్యక్షురాలు చొప్పరి అంజలి, ప్రధాన కార్యదర్శి తుంగతుర్తి పద్మ, నాయకులు పాల్గొన్నారు. – ముస్తాబాద్/గంభీరావుపేట/ఎల్లారెడ్డిపేట/వీర్నపల్లి/చందుర్తి

ప్రతీ పని వివరాలు రికార్డు చేయాలి

- డీఆర్‌డీవో నక్క శ్రీనివాస్
- రుద్రంగిలో ఈజీఎస్ సోషల్ ఆడిట్

రుద్రంగి: ఈజీఎస్‌లో చేసిన ప్రతీ పని వివరాలు రికార్డు చేయాలని, దీంతో తనిఖీల సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తవని డీఆర్‌డీవో నక్క శ్రీనివాస్ అన్నారు. స్థానిక రైతు వేదికలో ఈజీఎస్ పనులపై మంగళవారం ప్రజావేదిక నిర్వహించారు. మండలంలో జరిగిన రూ.2.84 కోట్లతో చేపట్టిన పనులను, రికార్డులను డీఆర్పీ బృందాలు పరిశీలించి నివేదికను చదివి వినిపించారు. పలు గ్రామాల్లో జరిగిన అవకతవకల వెల్లడించారు. నివేదికలను, సాక్ష్యాలను పరిశీలించిన డీఆర్‌డీవో బాధ్యులైన అధికారులపై జరిమానాలు, రికవరీకి ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న పనులు, కార్యదర్శుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. పనుల్లో నిర్లక్ష్యం, రికార్డుల్లో నమోదు చేయని పనుల వివరాలు వంటి అంశాల్లో రికవరీ కింద రూ.21 వేలు, జరిమానాలు రూ.24 వేలు బాధ్యులైన అధికారులపై విధించినట్లు ఎంపీడీవో శంకర్ తెలిపారు. అడిషనల్ డీఆర్‌డీవో మదన్‌మోహన్, జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ రామారావు, ఎంపీపీ గంగం స్వరూపారాణి, జెడ్పీటీసీ గట్ల మీనయ్య, వైస్ఎంపీపీ పీసరి చిన్న భూమయ్య, ఎంపీవో సుధాకర్, కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఆర్‌డీవో నక్క శ్రీనివాస్

కార్యాలయానికి వెళ్లేదెలా?



వేములవాడఅర్బన్: రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి వేములవాడ మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న మండల వ్యవసాయ అధికారి కార్యాలయం చుట్టూ వరదనీరు చేరింది. దీంతో కార్యాలయంలోకి వెళ్లేందుకు దారిలేక అధికారులు వరద నీటిలో నుంచి వెళ్తున్నారు.

అలుగు దూకుతున్న చెరువులు



అలుగుపోస్తున్న అనంతారం ప్రాజెక్టు

ఇల్లంతకుంట: మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, కుంటలు నిండుకుండల్లా మారాయి. మండలంలోని అనంతారం ప్రాజెక్టు మత్తడి పోస్తుంది. రేపాక, సిరికొండ, పెద్దలింగాపూర్, ఓబులాపూర్, వల్లంపట్ల, కందికట్కూర్, గాలిపల్లి, జవారిపేట, పత్తికుంటపల్లి తదితర గ్రామాల్లోని చెరువులు మత్తళ్లు దూకుతున్నాయి. వల్లంపట్ల, ఇల్లంతకుంట, కందికట్కూర్ గ్రామాల్లోని లోలెవల్ వంతెనల వద్ద నీటి ఉధృతి ఎక్కువగా ఉండటంతో పోలీసులు ప్రజలకు సూచనలు చేస్తున్నారు.



గంభీరావుపేట: వెంకటాద్రి చెరువు

గంభీరావుపేట: ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు భారీగా చేరి గంభీరావుపేట మండలకేంద్రంలోని వెంకటాద్రి(గంగమ్మ) చెరువు మంగళవారం నుంచి అలుగు పారుతోంది. నర్మాల ఎగువమానేరు ప్రాజెక్టు నుంచి వచ్చే నీటితో చెరువు పూర్తిస్థాయిలో నిండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సంక్షిప్త వార్తలు

పుస్తెమెట్టెలు అందజేత

ముస్తాబాద్: మండలంలోని నామాపూర్‌కు చెందిన గుగ్గిళ్ల బాబు, రజిత దంపతుల కూతురు స్వాతి, గూడెం గ్రామానికి చెందిన ఈడుగురాళ్ల బాలవ్వ, బుచ్చయ్య దంపతుల కూతురు లక్ష్మి వివాహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లగిశెట్టి శ్రీనివాస్ పుస్తె, మెట్టెలు, పట్టుచీరలను మంగళవారం అందజేశారు.

రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

వేములవాడరూరల్: వర్షాలతో తెగిన చెక్‌డ్యాం వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి డిమాండ్ చేశారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలంలోని బొల్లారం, లింగంపల్లి గ్రామాల్లో ఉన్న చెక్‌డ్యాం తెగిపోవడం వల్ల ఆ ప్రాంతంలో ఉన్న పంటలు నష్టపోయాయన్నారు. ఈ పంటలను పరిశీలించిన ఆయన వెంటనే ప్రభుత్వం వారికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ఎల్లారెడ్డిపేట: మండలంలోని బండలింగంపల్లికి చెందిన తుయ్యాల గంగాగౌడ్, జంగా మల్లారెడ్డికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సర్పంచ్ కొత్తపల్లి వాణి మంగళవారం అందజేశారు.

గౌడ సంఘం యూత్ అధ్యక్షుడిగా భరత్

తంగళ్లపల్లి: మండల గౌడ సంఘం యూత్ అధ్యక్షుడిగా సారంపల్లి గ్రామానికి చెందిన గుగ్గిళ్ల భరత్ గౌడ్ మంగళవారం నియామకం అయ్యారు.

అన్నదానం

సిరిసిల్ల: లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ అనంతుల శివప్రసాద్, గవర్నర్ హన్మాండ్ల రాజిరెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం జిల్లా ఆస్పత్రిలో రోగులు, వారి వెంట సహాయకులుగా ఉన్న వారికి అన్నదానం చేశారు.

పరామర్శ

ముస్తాబాద్: ముస్తాబాద్‌లో ప్రమాదశాత్తు బావిలో పడి మృతిచెందిన రైతు నర్సింలు కుటుంబాన్ని ఎంపీపీ జనగామ శరత్‌రావు మంగళవారం పరామర్శించారు. అలాగే పీఈటీల సంఘం జిల్లా కార్యదర్శి దూలం లక్ష్మీనారాయణ తండ్రి ఇటీవల మృతి చెందగా ఆయనను పరామర్శించారు.